క్లుప్తంగా

నా దేశం-నా మట్టి గర్వకారణం



సేకరించిన మట్టిని ఢిల్లీ తీసుకెళ్లేందుకు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

చంద్రగిరి: నా దేశం-నా మట్టి కార్యక్రమం దేశానికి గర్వకారణమని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేరా దేశ్- మేరా మట్టి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి సేకరించిన మట్టిని ఒక్కటి చేశారు. అనంతరం వాటిని శనివారం చంద్రగిరి నుంచి ఢిల్లీ తీసుకెళ్లనున్నారు. ఇందులో భాగంగా సేకరించిన మట్టిని శుక్రవారం ఆయన ఎంపీడీఓ రమేష్ బాబుతో కలసి ప్రభుత్వ అధికారులకు అందజేశారు. ఈఓపీఆర్డీ శశిరేఖ, రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, ఏపీఎం జ్యోతి, ఏఓ రవిచంద్ర, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదులో అభ్యంతరాలు తెలియజేయాలి

రామచంద్రాపురం: రైతులు ఈ-క్రాప్ నమోదులో అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఏఓ స్రవంతి అన్నారు. శుక్రవారం మండలంలోని సొరకాయలపాలెం, కేకేవీపురం, నడవలూరు, నెన్నూరు, సీరామాపురం, గంగిరెడ్డిపల్లిలోని రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ నమోదుపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటల వివరాలు అన్ని రైతుభరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కోసం ముసాయిదా జాబితాలను ప్రదర్శించినట్లు తెలిపారు. రైతులు సరిచూసుకోవాలని, ఏవైనా అభ్యంతరాలుంటే వెంటనే వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఏఈఓ సిరివెన్నెల, గ్రామ వ్యవసాయ సహాయకులు నిత్యాదేవి, రేణుక, నాగవేణి, పూజిత, రాణి, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ సందర్శన

తిరుపతి కల్చరల్: తిరుపతికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్‌రావు చెన్నారెడ్డి కాలనీలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌ను శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రూప్-2 కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో గంట సమయం గడిపారు. డెప్యూటీ సోషల్ వెల్ఫేర్ చెన్నయ్య, ఏపీ క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్, పాల్రాజు, మల్లారపు మధు, జియో రత్నంరెడ్డి పాల్గొన్నారు.







స్ఫూర్తి నింపిన యాత్ర

వైఎస్‌ఆర్ సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్ర స్ఫూర్తి నింపింది. ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చారు. తిరుపతి వీధుల్లో వైఎస్‌ఆర్ సీపీ జెండా రెపరెపలాడింది. నేతల ప్రసంగాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపాయి.





గద్దర్ స్ఫూర్తి ఈ తరానికి అవసరం

తిరుపతి సిటీ: గద్దర్ ఆలోచనలు, ఆయన సాహిత్యం, పోరాట పటిమ, అన్ని వర్గాలను ఆకట్టుకుందని, ఆయన స్ఫూర్తి ఈ తరానికి ఎంతో అవసరమని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల ఐక్య వేదిక, ఆంధ్రనాడు ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో గద్దర్ స్ఫూర్తి పుస్తకావిష్కరణ సభ శుక్రవారం నిర్వహించారు. విశిష్ట అతిథిగా ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పద్మనాభం విచ్చేశారు. గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల రాలేకపోవడంతో ఆమె తన ఫోన్ సందేశాన్ని వినిపించారు. ఏపీ దళిత మహాసభ అధ్యక్షుడు నూకతోటి బాబురావు, గద్దర్ స్ఫూర్తి పుస్తక సంపాదకుడు శ్రీరామ్, ఆర్‌పీఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు పి.అంజయ్య, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి, ప్రముఖ రచయిత గొడుగుచింత గోవిందయ్య, డాక్టర్ వెంకట్ నారాయణ, ఆచార్య శ్యామ్ డేవిడ్, ఆంధ్రనాడు హరిబాబు పాల్గొన్నారు.



గద్దర్ స్ఫూర్తి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

జూడో క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ



ఎస్‌జీఎఫ్ జిల్లా జూడో క్రీడాకారులతో జెన్ అకాడమీ ప్రతినిధులు

తిరుపతి ఎడ్యుకేషన్: గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్ 14, 17, 19 ఉమ్మడి చిత్తూరు జిల్లా బాలబాలికల జూడో జట్లు ఎంపిక పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మూడు కేటగిరీల్లో ఎంపికైన బాలబాలికల క్రీడాకారులు 52మందికి మదనపల్లెకు చెందిన ఎన్‌ఆర్‌ఐ టూటుకూరి శ్యాం సుందర్ టీషర్టులు బహూకరించారు. వీటిని శుక్రవారం తిరుపతిలో జెన్ అకాడమీ ప్రతినిధులు రాజేష్, భానుప్రకాష్‌రెడ్డి, కిరణ్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శులు జయరామయ్య, విజయలక్ష్మీ, జూడో జిల్లా కోచ్ గోపి, మేనేజర్లు చంద్రశేఖర్‌రాజు, సునీత, శివ చేతుల మీదుగా అందించారు. ఈ నెల 28నుంచి 30వ తేదీ వరకు సత్యసాయి జిల్లా, చిగిచెర్లలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ జూడో పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

తిరుపతి తుడా: త్యాగరాజ నగర్, మారుతి వీధిలోని శ్రీపద్మావతి టవర్స్ అపార్ట్‌మెంట్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూల్చివేశారు. అపార్ట్‌మెంట్‌లోని కొందరు అక్రమ కట్టడాలపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీపద్మావతి టవర్స్‌ను పరిశీలించి జేసీబీతో అక్రమ కట్టడాన్ని ధ్వంసం చేశారు.



అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని తొలగిస్తున్న జేసీబీ

అగస్తీశ్వర స్వామికి అన్నాభిషేకం



శ్రీఅగస్తీశ్వర స్వామి వారికి అన్నాభిషేకం

చంద్రగిరి: తొండవాడ స్వర్ణముఖీనది ఒడ్డున వెలసిన శ్రీఅగస్తీశ్వరస్వామి(ముక్కోటి)వారి ఆలయంలో రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు స్వామివారికి అన్నాభిషేక సేవను నిర్వహించి, శోభాయమానంగా అలంకరించారు. మధ్యాహ్నం ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లు శేషవాహనంపై, రాత్రి భూత వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

నేడు రుద్రపాదాల ముక్కోటి

ముక్కోటి ఉత్సవాల్లో కీలకమైన రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాన్ని శనివారం వేడుకగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి తెలిపారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం





వైద్య శిబిరంలో కమిషనర్ హరిత, పుదిపట్ల వైద్య శిబిరంలో సర్పంచ్ బడి సుధాయాదవ్, శ్రీరాములు

తిరుపతి తుడా: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన లక్ష్యమని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరిత పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను శుక్రవారం స్థానిక జీవకోన గురుకృప స్కూల్, ప్రకాశం రోడ్డు, తాతయ్యగుంట, స్కావెంజర్స్ కాలనీ ప్రాంతాల్లో నిర్వహించారు. అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఏర్పాట్లను కమిషనర్ హరిత పరిశీలించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, సూపరింటెండెంట్ రవి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యం

చంద్రగిరి: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా చూడలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెడ్డివారిపల్లి, నరసింగాపురం పంచాయతీలకు నరసింగాపురం ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 573 మంది పైగా ప్రజలు క్యాంపును సద్వినియోగం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి, ఎంపీడీఓ రమేష్‌బాబు అందుతున్న సేవలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. సర్పంచులు చెంచురత్నం, రేవతి, ఎంపీటీసీఅశ్విని, ప్రవీణ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి నరసింహులు, మాజీ సర్పంచ్ మునార్‌బీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ఎంఎల్‌హెచ్‌పీ జయశ్రీ, వీఆర్‌ఓ విజయ్, ఏఎన్‌ఎం సుగుణమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు సురక్ష అత్యుత్తమం

తిరుపతి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణులు ఆరోగ్య సంరక్షణకు అత్యుత్తమ కార్యక్రమం అని పుదిపట్ల సర్పంచ్ బడి సుధాయాదవ్ కొనియాడారు. తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల పంచాయతీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. బడి సుధాయాదవ్ మాట్లాడుతూ వైద్య బృందం గ్రామాలకే విచ్చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. వందలాది మంది స్థానికులకు వైద్య సేవలు అందించిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. వైఎస్‌ఆర్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములు, బడి వెంకటేష్‌యాదవ్, గోపి, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రావు, స్థానికులు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లులో..

భాకరాపేట: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి రక్ష అని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించారు. స్థానిక సర్పంచ్ మనోహర్, ఎంపీడీఓ దేవేంద్రబాబు, వైద్యులు పాల్గొన్నారు.